


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం 8 అక్టోబర్ 2024



**ఖమ్మం**

ఖమ్మం నగర వ్యవసాయ మార్కెట్‌లో ఖరీదుదారులు ఆర్డీ(రేట్ డిఫరెన్స్) దందాకు తెరలేపినట్లు ప్రచారం జోరుగా జరుగుతున్నది. అసలే అన్‌సీజన్ కావడంతో నీకింతం నాకింత అన్నట్లుగా వ్యవహారం సాగుతోంది. ఖరీదుదారుల సిండికేట్ దందానా.. మరేమిటో తెలియదు కానీ రెండు నెలలుగా జెండాపాటలో మార్పులేదు. ప్రస్తుతం రైతులు వానకాలం పంటలను అమ్మునేందుకు సిద్ధం కాగా.. ఖరీదుదారులు మరో దందాకు తెరలేపారు. కొందరు దడవాయిలను మచ్చిక చేసుకొని మార్కెట్ అధికారులకు తెలియకుండా ఆర్డీ దందాకు పాల్పడుతున్నారు. ఎండుమిర్చి పంటను - మిగతా5లో

# ఖరీదుదారుల మాంయాజాలం



**ఏఎంసీలో ఆర్డీ దందా !**

**ఉత్తుత్తి దడవాయిలదే ప్రధాన భూమిక**

**ప్రభుత్వ ఖజానాకు గండి**

# ధనలక్ష్మిగా లక్ష్మీతాయారు అమ్మవారు

## భద్రాద్రిలో వైభవంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**భద్రాచలం**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం లక్ష్మీతాయారు అమ్మవారు ధనలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. నాలుగు రోజులుగా వైభవోపేతంగా కొనసాగుతున్న ఉత్సవాల్లో భాగంగా అర్చకులు అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించడంతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నిర్వహించిన సామూహిక కుంకుమార్చనకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణోత్సవాల్లో - మిగతా3లో



# బతుకమ్మ ఆడుతూ.. సందేశమిస్తూ..

## ‘సే.. నో డ్రగ్స్’ ప్లకార్డులతో ‘అబ్కారీ’ బతుకమ్మ

**మామిళ్లగూడెం**

బతుకమ్మ అంటే.. మహిళలు, యువతులు సేకరించిన తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతారు. సందడి చేస్తారు. కానీ.. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులు ఆ శాఖ కార్యాలయ ప్రాంగణంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి సే.. నో డ్రగ్స్ అంటూ ప్లకార్డులు చేబూని వినూత్న రీతిలో బతుకమ్మలు పేర్చారు. సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే సంకల్పంతో సే.. నో డ్రగ్స్ అంటూ పూలతో తయారు చేసిన బతుకమ్మలను తయారు చేసి ఆడిపాడారు. డయల్-1098ను పూలతో తీర్చిదిద్ది మంచి సందేశాన్ని అందించారు. బతుకమ్మల రూపంలో మంచి సందేశాన్ని అందించిన సిబ్బందిని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మహిళా అధికారులతోపాటు సహాయ కమిషనర్ గణేశ్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్న ఇజ్రాయిల్

### అలీన విధానానికి తిలోదకాలు ఇచ్చిన మోడీ

### ఖమ్మంలో వామపక్షాల ప్రదర్శన



ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : పాలస్తీనాపై ఏడాదిగా యుద్ధం చేస్తున్న ఇజ్రాయిల్ ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్నదని వామపక్షాల నేతలు ఆరోపించారు. యుద్ధంతో వేలాది మంది ప్రాణాలు బలిగొంటుందని లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని వారు తెలిపారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పాత కలెక్టరేట్ ఎదురుగా గల చాకలి బలమ్మ విగ్రహం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో వామపక్షాల నాయకులు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ముసుగులో ఇజ్రాయిల్ యుద్ధకాండ కొనసాగిస్తుందని, గాజాపై జరిపిన దాడుల్లో 50వేల మంది మరణించారని ఇందులో 75 శాతం వృద్ధులు, పిల్లలే ఉన్నారని వారు తెలిపారు. ఇజ్రాయిల్ పశ్చిమాసియా దేశాలపై యుద్ధానికి తెగబడుతుందని దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన నెలకొందన్నారు. అంతర్జాతీయ న్యాయ స్థానం ఐక్యరాజ్య సమితి హెచ్చరించినా దాడులను ఇజ్రాయిల్ ఆపకపోవడం శోచనీయమన్నారు. చమురు సంస్థలపై ఆధిపత్యం కోసం ఇజ్రాయిల్ యుద్ధం చేస్తుందని, ఇజ్రాయిల్ ముడి చమురుపై ఆధిపత్యం, అమెరికాకు ఆయుధాలు అమ్మకం జరగాలని ఈ రెండు దేశాలు కుట్ర ఫలితమే ఈ యుద్ధమని వామపక్ష నేతలు తెలిపారు. మారిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన




నేపథ్యంలో యుద్ధాన్ని తక్షణం నిలిపివేయాలని వాయుపక్ష నేతలు డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ అలీన విధానానికి తిలోదకాలు ఇచ్చి సామ్రాజ్యవాద దేశాలకు పరోక్ష మద్దతునిస్తున్నారని, ఈ వైఖరిని నిరసించాలని వామపక్ష నేతలు పిలుపు నిచ్చారు. యుద్ధం కారణంగా ముడి చమురు ధర పెరుగుతుందని ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు తెలిపారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ నినాదించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎన్డి నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, గాదె లక్ష్మి నారాయణ, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, బోడా వీరన్న, రవి, రామకృష?, సిపిఎం నాయకులు వై. విక్రం, పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీను, కళ్యాణం వెంకటేశ్వరరావు, రవీంద్ర నాయక్, మాదినేని రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగన్న పురస్కార అవార్డు పోస్టర్ ఆవిష్కారం



### ఆవిష్కరించిన ప్రముఖ దినపత్రిక ఎడిటర్ కె శ్రీనివాస్

### ఖమ్మం నగరపాలక మున్సిపల్ మేయర్ నీరజ

ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కారానికి అరుణోదయ నాగన్న ఎంపికయ్యారు. ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో అవార్డును అందజేయనున్నారు. ఈ సందరాన్నీ పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవో కార్యాలయంలో ఖమ్మం నగరపాలక మున్సిపల్ మేయర్ పూనకొల్లు నీరజ, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావులు ఆదివారం సాయంత్రం నాగన్న పురస్కార అవార్డు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, టీజీవోస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. నాగన్న పోస్టర్ ను ఆవిష్కరించిన ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్ సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కార అవార్డు అందు కోనున్న అరుణోదయ నాగన్న పోస్టర్ ను ఆదివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్ ఆవిష్కరించారు. కథ సంకలనం పుస్తక ఆవిష్కరణ సభలో శ్రీనివాస్ తో కలిసి ప్రముఖ కవులు శివారెడ్డి, మువ్వా శ్రీనివాస రావు, వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్, జ్యోతి తదితరులు నాగన్న పోస్టర్ను ఆవిష్కరించారు.

# దేవి నవరాత్రోత్సవాల సందరరేగా 51వ డివిజన్లో అన్నదాన ప్రసాద కార్యక్రమం.





ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : 51 డివిజన్లో ప్రాంతంలో దేవి లినవరాత్రోత్సవాల సందరరేగా లింగం నరేంద్ర దంపతులు ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం, నిర్వహించడం జరిగింది. ఈ అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ కార్పొరేటర్ తొట రామారా వుపాల్గొని వారు మాట్లాడుతూ మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారి కృపాకటా క్షములు ప్రజలందరిపై ఉండాలని మనందరికీ ఉండాలని ఆ దిశగా అ మ్మవారిని వేడుకొని అన్న వితరణ నాకు కలిగినందుకు చాలా అదృష్టం గా భావిస్తున్నాను ఈ సందరరేగా తోట రామారావు గారు అన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు లింగం నరేందర్ దంపతులు మేకల భాం గ్వ్ జక్కుల నాగేంద్రబాబు రాహుల్ ముతేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

# రైతుల ఆదరణ పొందుతున్న ఇండోఫీల్ వారి "క్యూబికో

### ఆకు నాణ్యతను పెంపొందిస్తుంది.

### సులభంగా కరిగిపోతుంది



పాలేరు అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా కూసుమంచి మం డలం లింగారంతండా గ్రామానికి చెందిన హో లావత్ వీరన్న 4 ఎకరా ల్లోమిరప పంట సాగు చేస్తున్నాడు. పంట ను ఆశించే క్రిమి కీటకా లు, చీడపీడలు అయిన టువంటి తెల్లదోమ, పచ్చ దోమ, తామర పురు గు,నల్లి ప్రధాన కీటకా లను అంతం చేసేందుకు ఇండోఫిల్ కంపెనీ వారి క్యూబికో మరియు ఇండోలైజర్ వాడినట్టు తెలిపాడు. ఈ మందు పిచికారి చేయటం వలన పైన తెలిపిన క్రిమి కీటకాలను సమర్ధవం తంగా నిర్మూలిస్తుందని రైతు ధీమా వ్యక్తం చేశాడు. రైతులువా డవల సిన వారు ఎకరంకు మోతాదు (క్యూబికో 250 గ్రాములు ఇండో లైజర్ 250 ml గా వాడాలని తోటి రైతులకు సూచిస్తున్నాడు . ఈ యొ క్క మందులు పిచికారి చేయదలచిన వారు అన్ని ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ లలో లభిస్తున్నట్లు సమాచారం. ఈ యొక్క మందు పిచికారి చేయడం వల్ల ఎదుగుదలతో పాటు, మెత్తదనం, అధిక కొమ్మలు, పూత, కాతా రావడం జరుగుతుందని తన అనుభవాన్ని తోటిరైతులకు వివరిం చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు ఇండో ఫీల్ కంపెనీ కి చెందిన టీ.ఎస్.ఎం రాఘవేంద్ర డి.జి.ఈ నాగరాజు , డి.జి.ఓ రాహుల్ లు రైతులతో మాట్లాడుతూ ఇండో ఫీల్ ఉత్పత్తులను వివరించారు. ప్రత్యే కంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చౌక ధరలకు వచ్చే నకిలీ మం దులను మరియు బయో రకాలను వాడి మోసపోవద్దని ఈ సందరరేగా ఇండో ఫీల్ కంపెనీ సిబ్బంది తెలిపారు.

## యరమలకు నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి, విజయ్ బాబు, మట్టా దయానంద్.



వైరా అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. మంగళవారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, నీటిపారుదల శాఖ చైర్మన్ కాంగ్రెస్ మువ్వా విజయ్ బాబు, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, తల్లాడ ఎస్సై కొండలరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రాయల రాము, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, రావూరి ప్రసాద్, దుండేటి కేశవరెడ్డి, గంటల వెంకటా చారి, జక్కంపూడి కిషోర్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని రామ అప్పారావు, వేమిరెడ్డి కృషా?రెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, గొడుగునూరి లక్ష్మారెడ్డి, మూకర ప్రసాద్, బండి బాలసౌరి, షేక్ యాకుబ్ పాషా, రావుల గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే బిజెపి,మోడీ అమలు చేయాలి.

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న రూ.2,500 హామీని అమలు చేయాలి.**

**ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు. లక్ష్మి డిమాండ్.**

**మహిళల హక్కుల సాధనకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.**

**ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి.సరళ పిలుపు.**

**ఘనంగా ఉత్సాహపురితంగా జరిగిన ఐద్వా ఖమ్మం జిల్లా 12వ మహాసభ.**

**మహాసభ సందర్బంగా మహిళలతో భారీ ప్రదర్శన, జిల్లా వ్యాప్తంగా హాజరైన ప్రతినిధులు.**




ఖమ్మం అక్టోబర్ 07 ప్రజా జ్యోతి : మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలనీ,మహిళల హక్కుల సాధనకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు. లక్ష్మి పిలుపునిచ్చారు.స్థానిక నాగార్జున ఫంక్షన్ హాల్ లో ఐద్వా 12వ మహాసభ కొండపల్లి. దుర్గాదేవి నగర్ లో ఘనంగా ఉత్సాహపురితంగా జరిగింది.మహాసభ ప్రారంభానికి ముందుగా సత్తెనపల్లి.రామక ృష? భవన్ సిపిఎం ఆఫీస్ నందు మహాసభ ప్రారంభ సూచికగా ఐద్వా జెండాను మొట్టమొదటి ఐద్వా జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకురాలు ఏపూరి.జయ్యమ్మ గారు జెండాను ఆవిష్కరించడం జరిగింది.తొలుత సత్తెనపల్లి.రామక ృష? భవన్ నుండి నాగార్జున ఫంక్షన్ హాల్ వరకు ఐద్వా జెండాలతో మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం అమరవీరులకు నివాళి అర్పించి జిల్లా మహాసభను జిల్లా అధ్యక్షులు బండి.పద్మ,మెరుగు.రమణ,మెహరునిష.బేగం అధ్యక్ష వర్గంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి ఎంపికైన ప్రతినిధులతో మహాసభను నిర్వహించడం జరిగింది.మహాసభను ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు.లక్ష్మి గారు ప్రారంభించి మాట్లాడుతూ మోడీ, బిజెపి మూడో సారి అధికారంలోకి వచ్చాక మహిళల సాధికారత,33 శాతం రిజర్వేషన్ల అమలు,హక్కుల గురుంచి మాటలు చెప్పడం తప్ప చేతలో ఏమి చేయలేదని ఆమె ఆరోపించారు.అదే విధంగా తండ్రి ఆస్తిలో ఆడపిల్లకు సమాన హక్కును,మహిళా శిశు ప్రంగాణాలను, వరకట్న నిషేధ చట్టం కల్పించడంలో బిజెపి, మోడీ విఫలం చేదదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదనీ వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.తదనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల. భారతి గత మూడు







సంవత్సరాలుగా జిల్లాలో ఐద్వా చేసిన పోరాటాలను, భవిష్యత్ కర్తవ్యాలను ఉద్యమ నిర్మాణ నివేదికను ప్రశపెట్టడం జరిగింది. ఈ మహాసభలో మరో ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి. సరళ గారు మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారి హక్కుల సాధనకు క ృషి చేయాలని,సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ మహాభలో జిల్లా నాయకులుఅజీ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అప్రోజ్.సమీన,నాగసులోచన,ప్రభావతి,క ృష?వేణి,రజిత, పకీరమ్మ,సునీత,అమరావతి,రమ్య వీరితో పాటు జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే పండుగ. బతుకమ్మ పండుగ.



**తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి.**

పాలేరు అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : తెలంగాణ సాంస్క ృతిక వైభవమును చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు..ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూతెలంగాణ పూల పండుగ ఖ్యాతి ఖండాంతరాలు దాటింది.బతుకమ్మ పండుగ ప్రాశస్యాన్ని, పండుగలోని పరమార్ధాన్ని అమెరికాలో పలు రాష్ట్రా లు.తెలంగాణ సాంస ృతిక వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ఖ్యాతి ఖండాంతరాలను దాటిందన్నారు. తాజాగా అమెరికాలోని పలు రాష్ట్రాలు బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో తెలంగాణ ఆడపడుచులు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆడుతున్న విషయం విధితమే.తాజాగా అమెరికా రాష్ట్రమేనా చార్లెట్టే రాలేహ్ నగరంలో తెలుగు అసోసియే షన్ తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిం చారు.గత కొంత కాలంగా తెలంగాణ బతుకమ్మకు ఖండాంతరాల్లో గుర్తింపు తెచ్చేందుకు పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి క ృషి చేస్తున్నారు.

## యూటీ పనులను పరిశీలించిన ఐబి ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు





పాలేరు అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలం పాలేరు ఎడమ కాలువ వద్ద ఇటీవల గండి పడగా ఆ పనులను సోమవారం ఇరిగేషన్ శాఖ ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు ఎడమ కాలువ డ్యూటీ వద్ద పనులను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ యూటీ పనులు పూర్తిచేసి, కట్ట దగ్గర ఉన్న నీటిని మోటార్ల ద్వారా ఎడమ కాలువ లోకి ఎత్తిపోస్తున్నారు .నీళ్లు త్వరగా ఎత్తిపోయుటకు మరో 10 మోటార్లను సిద్ధంగా ఉంచామన్నారు. ఎప్పటికప్పుడు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందన్నారు. ఈ ఆకస్మీకంగా వచ్చిన వర్షాలకు నీటి నిలువ లేకుండా చేయాలని అక్కడ పనులు చేస్తున్న అధికారులకు ఈఈ మంగళపూడి వెంకటేశ్వర్లు సూచించారు.

# గౌర్ సేవలు ప్రశంసనీయం. చరిత్ర అజరామరం

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

## గౌర్ కు సిపిఐ ఘన నివాళి

ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : ఖమ్మం రాజ్యసభ సభ్యులుగా, ట్రేడ్ యూనియన్ నాయకులుగా రాజ్బహదూర్ గౌర్ అందించిన సేవలు ప్రశంసనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. కామ్రేడ్స్ అసోసియేషన్ సభ్యులుగా, సిపిఐ నాయకులుగా, సాయుధ పోరాట యోధునిగా గౌర్ చరిత్ర అజరామరమని ప్రసాద్ తెలిపారు. రాజ్బహదూర్ గౌర్ 13వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పోటు. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలాన్ని అలవర్చుకున్న గౌర్ సోషలిస్టు విప్లవంతో ప్రభావితుడయ్యాడని, మగ్దూం మోహినుద్దీన్ తో కలిసి హైదరాబాద్ కామ్రేడ్ అసోసియేషన్లో కీలక భూమిక పోషించారని ప్రసాద్ తెలిపారు. ఆల్ హైదరాబాద్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకత్వ బాధ్యతలు నిర్వహించిన గౌర్ సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. జైలులోనే ఉండి రాజ్యసభకు ఎన్నికైన ఘనత రాజాబహదూర్ గౌర్కు దక్కుతుందని ప్రసాద్ తెలిపారు. రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికైన గౌర్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. రైల్వేస్, సింగరేణి, ఆర్టీసి, మిల్లు కార్మిక సంఘాలను స్థాపించడంలో కీలక భూమిక పోషించారన్నారు. ఇంగ్లీష్, ఉర్దూలో



అపార జ్ఞానం కలిగిన గౌర్ పలు వ్యాసాలు రాశారని వాటిని సంకలంగా రూపొందించారని ప్రసాద్ తెలిపారు. గౌర్ ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమ నిర్మాణమే ఆయనకు సరైన నివాళి అని ప్రసాద్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామక ృష?, పగడాల మల్లేష్, గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామక ృష?, ఇటికాల రామక ృష? తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమ, మంగళ వారాల్లో పర్యటిం చనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలకు, బతుకమ్మ ఉత్సవాలకు హాజరు అవుతారని తెలిపారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ రఘురాం రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# రేపు వీర నారీమణుల బహుజన బతుకమ్మ సంబు రాలు



ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ సంబు రాలను ఈనెల తొమ్మిదవ తేదీన బుధవారం రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సమితి కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళల కే సొంతమని , మహిళల హక్కుల సాధనకు,సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ బహు జన బతుకమ్మ సంబరాల ను విజయవంతం చేయాలని పిలుపుని చ్చా రు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని , బహుజన బతుకమ్మ సంబరాలను మిన్నంటేలా చేసేందు కు మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రారంభం కానుందని , ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమానికి ఆహ్వానితురాలేనని పేర్కొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



మధిర అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : ఈ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఐదవ రోజు సందర్భంగా శ్రీ లలితా దేవి అలంకారం లో దర్శనమిచ్చినారు. భక్తులందరికీ తెలియజేయునది ఏమనగా దసరా సందర్భంగా శివలింగ సింహద్వారం నుండి ప్రవేశించి అమ్మవారిని దర్శించు కొన వలసిందిగా కోరుచున్నాము . పూజ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ లలితా దేవి అమ్మవారు ఈ శరన్నవరాత్రి సందర్భంగా దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినాము అని తెలిపినారు. పూజ చేయించుకునే భక్తులు శ్రీమాన్ శేషాచార్యులు గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించదరు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ దేశిరెడ్డి మాధవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



డాక్టర్ మట్టా. దయానంద్

సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : సత్తుపల్లి మండలం-నారాయణ పురం గ్రామానికి చెందిన కీ"శే"లు దేశిరెడ్డి మాధవరెడ్డి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## 2,85,000రూ.ల చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు హాస్పటల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కొరకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు



మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ అందజేయడం జరిగింది. దెందుకూరు -1,తొర్లపాడు-1, ఆత్కూరు-1 మల్లారం-1 చిలుకూరు-2 రాయపట్నం-2 దేశినేని పాలెం-1 గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు 2,85,000రూ. ల విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూరాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు, ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతి పేదవాడికి కార్పొరేట్ చికిత్సలు ఉచితంగా అందించేందుకు హెల్త్కార్డులను అందుబాటులోకి కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లు విడుదల కావడానికి కృషి చేసిన మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి సమయంలో ఆర్థికంగా సహాయం చేయడం తమ కుటుంబాలకు అండగా ధైర్యంగా ఉందని లబ్ధిదారులు అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజుమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష?, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట దేవిడ్, పగిడిపల్లి దేవిడ్, మహమ్మద్ రహీం, మైలవరపు చక్రి, కరివేద రాంబాబు, ఆవుల శీను, ఉట్ల రాంబాబు, దూదేకుల జానీ మొదలగు వారు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి నెలకు 40 సేవా కార్యక్రమాలతో ముందుకు పోతుంది



నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణలి

ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : సఖి జాతీయ మహిళా మండలి సేవా కార్యక్రమాలతో ముందుకు పోవాలని వారానికి పది సేవా కార్యక్రమాల చొప్పున నెలకు నాలుగు వారాలకు గాను 40 కుటుంబాలకు సేవ చేయాలని నిర?యించడం జరిగినది . దసరా తరువాత సేవా కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . ఖమ్మం సెంట్రల్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో కొన్ని కీలక నిర?యాలు తీసుకోవడం జరిగినది . అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మాత్రమే అత్యంత ఘనంగా నిర్వహించాలని ప్రతి సఖీ జాతీయ మహిళా మండలి ఆఫీసులో బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని సూచించడం జరిగినది . బుధవారం జరిగే బతకమ్మ సంబరాలను వాయిదా వేయాలని నిర?యించడం జరిగినది . ప్రతి రూపాయి సేవా కార్యక్రమాలకే ఖర్చు పెట్టాలని నిర?యించడం జరిగినది . ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య , నేషనల్ కోఆర్డినేటర్ దిరిశాల ఉమా , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనికా గౌరీ , నేషనల్ కో- కన్వీనర్ గంగుల శ్రీదేవి , నేషనల్ జాయింట్ సెక్రెటరీ సున్నం దీప్తి , పార్టీ నాగమణి , నేషనల్ కమిటీ మెంబర్స్ కల్వకుంట్ల శాంతి , సుబ్బకోటి బేబీ రాణి , జిల్లా జాయింట్ సెక్రెటరీ రమాదేవి , నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి , అనసూర్య, సరోజిని , నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుగ్గిరాల కోటేశ్వరి , ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు .

## ధనలక్ష్మిగా లక్ష్మీతాయారు అమ్మవారు

-మొదటిపేజీ తరువాయి

భాగంగా వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**ధనలక్ష్మి అమ్మవారి విశిష్టత**

'హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజాం.. అంటూ శ్రీసూక్తం అమ్మవారిని ధనలక్ష్మిగా కీర్తిస్తుంది. ధనం అంటే.. కేవలం డబ్బు మాత్రమే కాదు.. విద్య, బలం, కీర్తి తదితరాలన్నీ ధనమే. విద్య, హిర ణ్య, శక్తి, ధనాలను ప్రసాదిస్తుంది, అందుకే ఈ రూపంలో ఉన్న ధన లక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం' అంటూ పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా కిష్కింధకాండ పారాయణం చేశారు.

**నేడు ధాన్యలక్ష్మి అవతారం**

భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలోని ఉప ఆలయంలో లక్ష్మీతాయారు అమ్మవారు మంగళవారం ధాన్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిస్తారు.

# మా భూమి మాకు ఇప్పించండి

### తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### విలేకరుల సమావేశంలో బాధితులు గుగులోతు సోమ్లా, హరినాథ్ బాబు ఆవేదన




ఖమ్మం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి : మా భూమి మాకు ఇప్పించి తమకు న్యాయం చేయాలని గుగులోతు సోమ్లా, గుగులోత్ హరినాథ్ బాబు, అధికారులను వేడుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లోసోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం గోరీలపాడు తండా పెరిక సింగారం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 86 లో 9 కుంటల భూమి ఉందని , ఈ భూమి 1984 సంవత్సరం నుండి తమ ఆధీనంలోనే ఉందని దీన్ని సాగు చేసుకుంటున్నామని తెలిపారు . తహసిల్దార్ కార్యాలయంలో సాదా బైనామాతో బానోతు హము కుమారుడు బానోతు వెంకన్న తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన చైన్ మెన్ గా పనిచేస్తున్నాడని ఇట్టి భూమిని ఆక్రమించుకొని తన తండ్రి పేరుతో పట్టా చేయించాడని ఆరోపించారు . గ్రామ పెద్దలు ఇరువురిని గ్రామ పెద్దలు పిలిపించి విచారించగా సదరు భూమి గుగులోతు సోమ్లాదిగా తేలిందన్నారు. పెద్ద మనుషుల సమక్షంలోని ఒప్పందం చేసుకున్నారని 2023 ఏప్రిల్ 9న పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. బానోతు హము అతని కుమారుడు బానోతు వెంకన్న తమ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నాడని, తమకు న్యాయం చేయాలని కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన చైన్ మెన్ గా పనిచేస్తున్న బానోతు వెంకన్న తన పలుకుబడిని ఉపయోగించి తన తండ్రి పేరుతో పట్టా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు . కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నాడని, గత 40 సంవత్సరాలకు సాగులో ఉన్నామని తెలిపారు. తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న బానోతు హాము అతని కుమారుడు వెంకన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ గూగుల్ త్ బాబు నాయక్ , గూగుల్ త్ సాక్క, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఖరీదుదారుల మాయాజాలం

-మొదటిపేజీ తరువాయి

కొనుగోలు చేసి దడవాయిల రికార్డుల్లో మాత్రం తక్కువ ధరకు పంటను కొనుగోలు చేసినట్లు చూపుతున్నారు. విదేశాలకు ఆశించిన మేర ఎగుమతులు లేకపోవడంతో అసలైన ఖరీదుదారులు కొనుగోళ్లకు దూరంగా ఉన్నారు. దేశీయ వాడకం నిమిత్తం కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే కొందరు వ్యాపారులు ఈ దందాకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తున్నది. ఈ తతంగం కేవలం దడవాయిలు, వ్యాపారులకు మధ్య అవగాహనతోనే కొనసాగుతుండడం విశేషం. దీనికితోడు ఒక్కరిద్దరు పత్తి, మిర్చి ఖరీదుదారులు ఏకంగా జీరో దందాకు తెగబడుతున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు, ఖరీదుదారులు, దడవాయిల మధ్య పొరపొచ్చాలు రావడంతో మార్కెట్‌లో బహిరంగంగానే ఆరోపణలు చేసుకుంటున్నారు. మార్కెట్లో అక్రమ వ్యాపారాలు, ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తుల చేతుల్లోకి కాంటాలు వెళ్లడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కొందరు వ్యాపారులు వాపోతున్నారు.

**ఉత్తుత్తి దడవాయిలతోనే చిక్కులు..**

నగర వ్యవసాయ మార్కెట్ ఏర్పడి దాదాపు 90 సంవత్సరాలు కావస్తున్నది. ఈ కాలంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. పదుల సంఖ్యలో ఉన్న కమీషన్ వ్యాపారులు వందల సంఖ్యలోకి వచ్చారు. ఖరీదుదారులు 20-30 నుంచి 350 మందికి పైగానే అయ్యారు. వీరితోపాటు ట్రాలీ అసోసియేషన్, హమాలీలు, చివరకు ఉద్యోగుల సంఖ్య సైతం రెండు మూడు రెట్లు పెరిగింది. కానీ.. దడవాయిలు గతంలో 86 మంది ఉండగా.. అదే సంఖ్య నేటికీ కనపడుతున్నది. మార్కెట్ ఏర్పడిన తొలినాళ్లలో దడవాయి పని చేయలేని వారు తన వారసుడు లేదా ఇతర వ్యక్తులకు పనిని అమ్ముకునే వారు. రానురాను దాని విలువ భారీగా పెరిగిపోయింది. ఒక్కో దడవాయి పని ఇతర వ్యక్తి కొనుగోలు చేస్తే అందుకు ప్రతిఫలంగా రూ.15 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు ముట్టజెప్పడం విశేషం. గత కొద్దినెలల్లోనే 86 మందిలో 20 మంది వరకు పని అమ్ముకున్నట్లు సమాచారం. అయితే ఇంత పెద్దమొత్తంలో పని కొన్న కొత్త వ్యక్తులే అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖరీదుదారులకు సహకరిస్తూ తక్కువ ధరను వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంటాల ప్రక్రియలో సైతం అనేక అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. కేవలం నల్లరంగు అంగీ తప్ప వారికి లైసెన్స్ లేకపోవడంతోనే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని మార్కెట్ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతున్నది.

## ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి లేడు

**మంత్రి కోమటిరెడ్డి**

**దేవరకొండ :** దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరకొండ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యేలు బాలు నాయక్, జయవీర్ రెడ్డి పాల్గోన్నారు. చైర్మన్‌గా జమున మాధవరెడ్డి, వైస్ చైర్మన్ గా సర్వయ్య, డైరెక్టర్లు, పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు నక్కలగండి ద్వారా అన్ని కాలువలకి నీళ్లు ఎలా పంపాలి అని ఎప్పుడూ ఆలోచించే వాళ్ళం మేము. రైతుల సమస్యలు పరిష్కరించే పదవే మార్కెట్ కమిటీ పదవి. రైతుల కోసమే ఎస్ఎల్బిసి నీ ప్రారంభించామని అన్నారు. 2013 ఎన్నికల్లో బలు నాయక్ నీ ఒడగొట్టడానికి కుర్చీ వేసుకుని ఎస్ఎల్బీసీ కంపిల్ట్ చేస్తా అని చెప్పి ఎవ్వరూ దిక్కు లేకుండా పోయారు. ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి అందరూ ఎటుపోయారో తెలియదు. నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే మా లక్షం. దుర్మార్గుడు కేసీఆర్ సొరంగాన్ని పండబెట్టే దేవుడు కేసీఆర్ నీ ఫాం హౌస్ లో పండ పెట్టిండు. మిషన్ భగీరథ ద్వారా ఇంటికి నల్ల అని చెప్పి డబ్బులు అన్ని వృధా చేశారు. ఎస్ఎల్బిసికి బదులు పనికి మాలిన కాళేశ్వరానికి డబ్బులు వృధా చేశారు. కేసీఆర్ జగదీష్ రెడ్డి హరీష్ రావు నల్గొండకు అన్యాయం చేశారు. .రైతుల కోసం 2 లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పాం చేశామని అన్నారు. హరీష్ రావు మి ప్రభుత్వం ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించి 15000.20000 వేసి మిత్తిలకే పోయినవి ఇంకా సిగ్గు లేకుండా మమ్మల్ని అంటుండు. దేవరకొండ నియోజకవర్గం లో 4000 ఇల్లు ఇస్తం. .వాళ్ళ లగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా ఉండము.ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం. పది ఏళ్లు అధికారం ఇస్తే 7లక్షల కోట్లు అప్పుచేసి పోయిండు కానీ ఒక్క ఇల్లు కట్టింది లేదు. .మాది పనిచేసే ప్రభుత్వం.ప్రపంచం లో ఎక్కడా కుడా ఈలాంటి సొరంగం లేదు. నెలలో ఎస్టి ఎస్సీ బీసీ హాస్టల్ లు ఏర్పాటు చేస్తాం. కేసీఆర్ ఎక్కడా ఉండొ తిలిదు.అసంబ్లి రాడని అన్నారు. మూసి క్లీన్ చెయ్యొద్దు అంటున్నా హరీష్ రావు కేటీఆర్ ఫ్యామిలీతో పోయి నెల రోజులు మూసి పక్కన ఉందం. .అరె అండ్ బి శాఖ ద్వారా అన్ని గ్రామాల్లో రోడ్స్ వేయించుకోకపోతే నా పేరు వేకంట్ రెడ్డి నే కాదు. 10 ఏళ్ళకెల్లి జగదీష్ రెడ్డికి ఎస్ఎల్బీసీ ఉదయ సముద్రం తెలియదు మొహం కిందికి వేస్తే ఎత్తడం తెలియదు. .నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ కంచు కోట మళ్ళీ ఎలక్షన్ లో ఎవ్వరినీ కూడా మళ్ళీ కాళ్ళు పెట్టనివ్వమని అన్నారు.